పేదరికమే ప్రభుత్వ పథకాలకు ప్రామాణికం

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు



సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకుంటున్న ఎంపీ మోపిదేవి

చెరుకుపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పరిపాలనలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. చెరుకుపల్లి సచివాలయం–2 పరిధిలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. చెరుకుపల్లి దేవిచౌక్‌లో ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఎంపీ మోపిదేవి బుడా చైర్మన్ దేవినేని మల్లిఖార్జునరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మోపిదేవి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటూ ప్రజలు చెప్పిన ఫిర్యాదులను సచివాలయ సిబ్బంది గ్రీవెన్స్‌లో నమోదు చేయించారు. అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జగనన్న ప్రభుత్వంలో ఎటువంటి దళారుల ప్రమేయం లేకుండా అర్హత ఉంటే ప్రభుత్వ సంక్షేమ పథకం ఇంటివద్దకే వస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలందరికీ అందుతున్న సంక్షేమం కొనసాగాలంటే మరో మారు అందరూ జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, పార్టీ మండల కన్వీనర్ పైనం ఏడుకొండల రెడ్డి, సర్పంచ్ దేవరకొండ వాణి, నాయకులు బండారు రామారావు, ఎల్లెల రవికిరణ్, నాగుల నరసింహారావు, ఏమినేని వెంకటేశ్వరరావు(నాని), నాగుల గోపి, వాకా వెంకటేశ్వరరావు, తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ మురళి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంట వివరాలను నమోదు చేయించుకోవాలి

రేపల్లె రూరల్: రైతులు తమ పంట వివరాలను విధిగా వ్యవసాయ అధికారులచే నమోదు చేయించుకునే విధంగా రైతులను చైతన్యపరిచే బాధ్యత వ్యవసాయ అధికారులదేనని రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు సయ్యద్ అక్తర్ హుస్సేన్ అన్నారు. వైఎస్సార్ రైతు దినోత్సవంను పురస్కరించుకుని డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పరిహారం విడుదలపై శనివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో నియోజకవర్గంలోని నాలుగు మండలాల వీఏఏలకు, విలేజ్ అగ్రికల్చరల్ అసిస్టెంట్‌లకు నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. పంట వివరాలు నమోదు చేయించుకున్న రైతులకు ప్రభుత్వ పథకాలు చేరవేయాలన్నా, ఆపత్కాలంలో ఆదుకోవాలన్న సులభతరమవుతుందన్నారు. అదేవిధంగా ప్రతి రైతు తమ పంటకు సంబంధించి ఈకేవైసీ చేయించుకోవాలనిచెప్పారు. ఆయా అంశాలను రైతులకు అధికారులు తెలియజేయాలని కోరారు.

ఆక్వా ల్యాబ్‌తో ప్రయోజనాలెన్నో..

మార్కెట్ యార్డు ప్రాంగణంలో రూ.82లక్షలతో నూతనంగా నిర్మించిన ఆక్వా ల్యాబ్‌తో రైతులకు మేలు చేకూరుతుందని ఏడీఏ అక్తర్ హుస్సేన్ చెప్పారు. ఈ ప్రయోగశాలతో ధాన్యం, ఆక్వాలకు సంబంధించిన ప్రయోగాలను ఇక్కడే నిర్వహించవచ్చన్నారు. బాపట్ల వరకు వెళ్లకుండానే రేపల్లెలో ఏర్పాటు చేసిన ఆక్వా ల్యాబ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అగ్రి ఆక్వా ల్యాబ్‌ను ప్రారంభించారు. జడ్పీటీసీ బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, ఎంపీటీసీ మేడికొండ సుధాకర చంద్రహాసరావు, మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకరరావు, ఏఈఓలు, ఎంపీఈఓలు, వెటర్నరీ, ఫిషరీస్ అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలు చౌకబారు విమర్శలు మానుకోవాలి

భట్టిప్రోలు: గ్రామ టీడీపీ నాయకులు ప్రభుత్వం, వైఎస్సార్ సీపీ నాయకులపై చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని మండల కో–ఆప్షన్ సభ్యుడు షేక్ సలీమ్ తెలిపారు. శనివారం భట్టిప్రోలులోని మార్కెట్ యార్డులో వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ వార్డు సభ్యుడిగా ఓడిన తూనుగుంట్ల సాయిబాబా వైఎస్సార్ సీపీ మ్యానిఫెస్టో చూపిస్తూ హామీలపై చర్చకు సిద్ధమని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. మోసం చేసిన టీడీపీని ప్రజలు ఛీకొట్టినా సిగ్గులేకుండా వచ్చేది మా ప్రభుత్వమేనని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. వార్డు మెంబర్‌గా ఓడించినా సిగ్గు లేకుండా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పదవి తెచ్చుకుని నిత్యం ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. భట్టిప్రోలు మాజీ సర్పంచ్ కంభం మరియమ్మ మాట్లాడుతూ సాయిబాబా దళిత ద్రోహి అని, తాను సర్పంచ్‌గా ఉన్నప్పుడు అవమాన పరచి నానా ఇబ్బందులకు గురి చేసిన ఘటనలు ప్రజలందరికి తెలిసిందేనన్నారు. వైఎస్సార్ జిల్లా యువజన విభాగం కార్యదర్శి పీజీ అరుణ్‌శాస్త్రి, మోర్ల కోటేశ్వరరావు, గోలి శ్రీనివాసరావు, గాడల్లి దేవదాసు, గోల్కొండ సాయి, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

కిలోన్నర గంజాయి స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు, పక్కన సీఐ చంద్రశేఖర్

తెనాలిరూరల్: పట్టణంలోని ముత్తెంశెట్టిపాలెం కబేళా వంతెన సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో వన్ టౌన్ సీఐ కె.చంద్రశేఖర్ శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో సిబ్బందితో కలసి ఆకస్మిక దాడులు నిర్వహించారు.ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి కిలోన్నర గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక వన్‌టౌన్ సర్కిల్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితుల వివరాలను డీఎస్పీ బి.జనార్ధనావు వెల్లడించారు. చినరావూరుకు చెందిన శెట్టి సందీప్ చంద్ర రాజ్ అలియాస్ బాబు, రామలింగేశ్వరపేట గౌడ కాలనీకి చెందిన నుసుము గోపీకృష్ణ చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించేందుకుగాను గంజాయి అమ్మకాలు ప్రారంభించారు. తూర్పు గోదావరి జిల్లా తుని నుంచి గంజాయి తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతూ జల్సాలు చేసుకుంటున్నారు. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి కబేళా వంతెన వద్ద అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 1.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.75 వేలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. వీరిని కోర్టులో హాజరుపరుస్తున్నట్లు చెప్పారు. నిందితులను అరెస్ట్ చేసిన సీఐ చంద్రశేఖర్, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, ఏఎస్ఐ కె.రత్నరాజు, హెడ్‌కానిస్టేబుల్ కె.బాబూరావు, సిబ్బంది షరీఫ్, శ్రీనివాసరావులను డీఎస్పీ అభినందించారు.

'బాబూజీ'కి హరియాణా గవర్నర్ అభినందన



హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయతో బాబూజి పాత్రధారి మిలటరీ ప్రసాద్, దర్శకుడు దిలీప్‌రాజా

తెనాలి: నిర్మాణంలో ఉన్న మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ బయోపిక్ చిత్రం 'బాబూజీ'లో టైటిల్ పాత్రధారి, తెనాలికి చెందిన నటుడు మిలటరీ ప్రసాద్‌ను హరియాణా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అభినందించారు. హైదరాబాద్‌లో శనివారం గవర్నర్‌ను మిలటరీ ప్రసాద్, చిత్ర దర్శకుడు దిలీప్‌రాజా కలిశారు. సినిమా విశేషాలను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్న గవర్నర్ దత్తాత్రేయ, బాబూజి పాత్రధారి ఆహార్యాన్ని మెచ్చుకున్నారు. వాస్తవికతకు ప్రాధాన్యతనిస్తూ రాజీపడకుండా సినిమాను తీయాల్సిందిగా సూచించినట్లు దిలీప్‌రాజా చెప్పారు. 2024, జనవరి 9న బాబూజి సినిమాను తెలుగుతో పాటు హిందీ, తమిళ్, కన్నడ, మలయాళీ భాషల్లో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. సినిమా నిర్మాణ బాధ్యతలను విజయ్‌చంద్ర బోనెల పర్యవేక్షిస్తున్నట్లు వివరించారు.

పేదప్రజల గుండెచప్పుడు వైఎస్సార్



భారీ కేక్ కట్ చేసి, నాయకులకు తినిపిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి

- జాతీయ రహదారి కూడలిలో వైఎస్సార్ స్మృతివనం
- రైతు బాంధవుడికి బాపట్లలో భారీ విగ్రహం
- నివాళులర్పించిన ఎమ్మెల్యే కోన రఘుపతి

బాపట్ల: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి ఘన నివాళి అర్పించేవిధంగా బాపట్లలో భారీ స్మృతివనం నిర్మాణం చేపడుతున్నామని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం బాపట్ల పట్టణంలో భారీ ప్రదర్శన చేపట్టారు. స్థానిక మూర్తిరక్షణనగర్, చీలు రోడ్డు, మార్కెట్‌యార్డు వరకు ద్విచక్రవాహన ప్రదర్శన చేపట్టారు. మార్కెట్ యార్డు ఎదురు జాతీయరహదారి మధ్యలో 1.5ఎకరాల్లో నిర్మాణం తలపెట్టిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి స్మృతివనానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ పరిపాలించిన సువర్ణయుగాన్ని తరతరాలు గుర్తుంచుకుంటారని తెలిపారు. మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్ఫూర్తితో ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని తెలిపారు. బాపట్ల జిల్లా ఏర్పాటుతోపాటు 4లైన్ల జాతీయ రహదారి, పట్టణంలో మరో 4లైన్ల రోడ్డు నిర్మాణానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కృషి చేశారని గుర్తుచేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, పార్టీ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, కాగిత సుధీర్‌బాబు, చింతల రాజశేఖర్, ఇనగలూరి మాల్యాద్రి, చిన్నపోతుల హరిబాబు, గవిని కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రూపకర్త వైఎస్సార్

పాతనందాయపాలెం(కర్లపాలెం): ఎందరో పేద వారికి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించి ఎందరో ప్రాణాలను కాపాడి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ రూపకర్తగా నిలిచి, ఆరోగ్య ప్రదాత అయ్యారని ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు. కర్లపాలెం మండలం పాతనందాయపాలెం గ్రామంలో సర్పంచ్ కావూరి చిట్టెమ్మ, జగన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్‌చేశారు. గ్రామ సర్పంచ్ కావూరి చిట్టెమ్మ, పార్టీ కర్లపాలెం మండల అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆకర్షితులవుతున్నారు

- ఎంపీ మోపిదేవి వెంకట రమణారావు
- టీడీపీకి చెందిన 20 కుటుంబాలవారు వైఎస్సార్ సీపీలో చేరిక



వైఎస్సార్ సీపీలో చేరిన 20 కుటుంబాలకు చెందిన టీడీపీ కార్యకర్తలు

చెరుకుపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనకు ఆకర్షితులై ఎప్పటి నుంచో టీడీపీలో క్రియాశీలక పాత్ర పోషించిన నాయకులు, కార్యకర్తలు జగనన్నవైపు నడుస్తున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని రాంబొట్లపాలెం పంచాయతీ మోరవాకుపాలెం పంచాయతీకి చెందిన 20 కుటుంబాల వారు స్థానిక సర్పంచ్ చీరాల ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో, ఎంపీ మోపిదేవి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వారిని ఎంపీ మోపిదేవి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో పగడం అంజిరెడ్డి, పగడం శ్రీనివాసరెడ్డి, పగడం సుబ్బారెడ్డి, అక్కల వెంకట శ్రీనివాసరెడ్డి, పగడం ఏడుకొండల రెడ్డి, పగడం వెంకట సుబ్బారెడ్డి, వారితో పాటు మరో 50మంది ఉన్నారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలరెడ్డి, బండారు రామారావు, కామినేని కోటేశ్వరరావు, మరివాడ శివప్రసాద్, కేరేళ్ల ఖాశీ, చెన్ను కోటేశ్వరరావు, చీరాల సాంబిరెడ్డి, తూము కోటేశ్వరరావు, కూరేటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ



తెనాలిటౌన్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ మండలం కొలకలూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడు, ఎనిమిది తరగతి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎం.నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు. పొగాకుకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో డాక్టర్ సుబ్బారావు, ఆరోగ్య సూపర్‌వైజర్ లక్ష్మీప్రసన్న, ఏఎన్ఎం గజలక్ష్మి, ఉపాధ్యాయులు బి.శోభ, ఎం.అన్నారావు, టి.శ్రీనివాసరావు, ఎం.మారుతీ కిరణ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాలపై సీఎం నిర్ణయం చారిత్రాత్మకం

తెనాలి: రూ.5 లక్షలలోపు ఆదాయం కలిగిన దేవాలయాల నిర్వహణ బాధ్యతను ధర్మకర్తలు, అర్చకులకు అప్పగించటం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని ఆపన్న ప్రదీపనా బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమశర్మ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాచీన ఆలయ వ్యవస్థను, ఆలయాలను నమ్ముకున్న అర్చక కుటుంబాలను ఆదుకొని, ఆదరణ చూపిన ఘనత రాష్ట్రం ఆవిర్భావం నుంచి ఉన్న పాలకుల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఆదరణకు నోచుకోని ఆలయాలకు గతంలో దూప దీప నైవేద్యాలకు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి నిధులను కేటాయించి అర్చకులకు సాయం చేశారని, తాజాగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంతో ఆలయ అర్చక వ్యవస్థకు రక్షణ చేకూర్చారని తెలిపారు.

కొలకలూరు పీహెచ్‌సీ సందర్శన



తెనాలిటౌన్: రూరల్ మండలం కొలకలూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు శనివారం సందర్శించారు. వైద్యశాలలో రికార్డు రిజిస్ట్రార్‌లను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలను గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓపీ, ఎఫ్ఆర్ఎస్, ఇతర ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావుకు సూచించారు. అనంతరం నందివెలుగు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రాన్ని డాక్టర్ శ్రావణ్‌బాబు సందర్శించారు. కంటివెలుగు కార్యక్రమం జరిగిన విధానం గురించి పరిశీలించారు. రోగులకు కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శుక్లముల ఆపరేషన్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

20న ఉచిత నేత్ర వైద్యశిబిరం

తెనాలి: రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో సభ్యుల సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు శనివారం నిర్వహించిన క్లబ్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 20న తెనాలిలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ నూతన అధ్యక్షుడు పావులూరి రాంబాబు తెలిపారు. జయప్రకాష్‌నగర్‌లోని రోటరీ కార్యాలయంలో క్లబ్ నూతన పాలకవర్గం నేతలు, సభ్యులతో సమావేశమయ్యారు. గణేష్‌యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
బాపట్ల

ఆదివారం ၊ 9 ၊ జూలై ၊ 2023




వెంకన్న సన్నిధిలో హైకోర్టు జడ్జి

చిలకలూరిపేటటౌన్: బొప్పూడి కొండపై శ్రీవెంకటేశ్వరస్వామిని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ శనివారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు.



నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌యార్డులో శనివారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.1,000, గరిష్ట ధర రూ.2000, మోడల్ ధర రూ.1,400 వరకు పలికింది.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 519.30 అడుగుల వద్ద ఉంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 1,350 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.



కొల్లూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

చెక్కుచెదరని సంక్షేమ స్ఫూర్తితో జన జీవితాలపై బలమైన ముద్రవేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఊరూవాడా ఉప్పొంగింది. అమరశేఖరునికి నీరాజనం పలికింది. జనా'కర్షక' రూపానికి ప్రజాగళం జయ జయధ్వానాలు చేసింది. మరణం లేని మహానేతా.. మా గుండెల్లో నీ రూపం సజీవం అంటూ కీర్తించింది. వైఎస్సార్ సీపీ శ్రేణులు అన్నదానాలు, పండ్ల పంపిణీతో సేవా స్ఫూర్తిని చాటాయి. రాజర్షికి నిజమైన నివాళి అర్పించాయి.

జన'శేఖర'.. అజరామర

నీ'రాజ'నం

- వైభవంగా వైఎస్సార్ జయంత్యుత్సవం
- మనసారా స్మరించుకున్న ప్రజలు
- వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో విస్తృత సేవా కార్యక్రమాలు
- అన్నదానాల నిర్వహణ, రోగులకు పండ్లు పంపిణీ



రేపల్లె బస్టాండ్ సెంటర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణారావు

బాపట్ల: జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం వైభవంగా నిర్వహించారు. వాడవాడలా అన్నదానాలు, రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయి.

- వేమూరు నియోజకవర్గంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంత్యుత్సవం జరిగింది. కొల్లూరు మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేశారు. వేమూరు మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి మాట్లాడారు.
- రేపల్లె నియోజకవర్గంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి వైఎస్సార్‌కు నివాళి అర్పించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.
- బాపట్ల నియోజకవర్గంలో భారీ ద్విచక్రవాహన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనలో ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు వద్ద మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్మృతి వనానికి శంకుస్థాపన చేశారు.
- వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్‌బాబు ఆధ్వర్యంలో మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వేటపాలెంలో అగ్రిల్యాబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా పాల్గొన్నారు.
- అద్దంకిలో రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.
- పర్చూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ ఆధ్వర్యంలో భారీ ద్విచక్రవాహనాల ప్రదర్శన నిర్వహించారు.

అగ్రి ల్యాబ్‌తో నకిలీల ఆటకట్టు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లిలో అగ్రిటెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: నియోజకవర్గ స్థాయిలో ఏర్పాటు చేసిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌తో నకిలీ విత్తనాలు, పురుగుమందులకు చెక్ పెట్టవచ్చని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వెనుక భాగంలో రూ.55 లక్షలతో నిర్మించిన ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల నాణ్యత పరీక్ష (అగ్రి టెస్టింగ్ ల్యాబ్) భవనం, రూ.42.36 లక్షలతో సమకూర్చిన పరికరాలను శనివారం అంబటి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలకు సరఫరా చేసే విత్తనాలు, ఎరువుల నాణ్యతపై పరీక్ష చేయించుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి ఐ.మురళి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు పాల్గొన్నారు.

కర్షక ప్రభుత్వం



ఉచిత పంటల బీమా నమూనా చెక్కును అందిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే కోన రఘుపతి

కలెక్టర్ రంజిత్‌బాషా

బాపట్ల: రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కలెక్టర్ పి.రంజిత్ బాషా చెప్పారు. రైతు దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా నగదు పంపిణీ కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించడంతో ఆ కార్యక్రమాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే, కలెక్టర్ వర్చువల్ విధానంలో తిలకించారు. అనంతరం కలెక్టర్ పి.రంజిత్ బాషా, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి చేతుల మీదుగా జిల్లాలోని 7,461 మంది రైతులకు పంటల బీమా ద్వారా మంజూరైన రూ.5.04 కోట్ల చెక్కును అందజేశారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి కలెక్టర్, ఎమ్మెల్యే అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి మాట్లాడుతూ రైతు దినోత్సవ నిర్వహణ అభినందనీయమన్నారు. ఇది కర్షక ప్రభుత్వమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి షేక్ అబ్దుల్ సత్తార్, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మంతెన దశరథ మహారాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి.ప్రసాద్, అనుబంధశాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

తనువు చాలించి.. ముగ్గురికి కొత్త జీవితం

బ్రెయిన్‌డెడ్ అయిన మహిళ అవయవదానం



అవయవ దానం చేసిన రమాదేవి (ఫైల్)

ఇంకొల్లు (చినగంజాం): తాను తనువు చాలించినా.. అవయవదానం ద్వారా మరో ముగ్గురికి కొత్త జీవితాన్నిచ్చింది ఆ మహిళ. బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన ఈదర గోవిందరెడ్డి భార్య రమాదేవి (55) ఈనెల 3వ తేదీ హైదరాబాద్‌లో తన మేనల్లుడు తులసిరెడ్డితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో ఆటో ఢీకొంది. ఈ దుర్ఘటనలో ఆమె చేతికి తీవ్ర గాయమై ఆమె ఆటోపై పడిపోయింది. ఆ సమయంలో ఆమె తలలో ఆటోకు బిగించి ఉన్న ఇనుప చువ్వలు దిగిపోయి ఆమెకు తీవ్ర రక్తస్రావమైంది. స్థానికుల సాయంతో ఆమెను ముందుగా పీఆర్‌కే హాస్పిటల్‌లో చేర్పించారు. సకాలంలో చికిత్స అందకపోవడంతో ఆమె జీవించే అవకాశాలు పూర్తిగా తగ్గిపోయాయి. విషయం తెలుసుకున్న బంధువులు ఈ నెల 5వ తేదీ ఆమెను గ్లెన్ ఈగల్స్ గ్లోబల్ హాస్పిటల్‌లో చేర్పించగా అక్కడి వైద్యులు ఆమె బ్రెయిన్ డెడ్ అయిందని, అవయవాలు మాత్రం పని చేస్తున్నాయని, సమయం గడిస్తే అవి కూడా పనిచేసే పరిస్థితి ఉండదని తేల్చి చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు చేసేదేమీ లేని పరిస్థితిలో ఆమె అవయవాలను దానం చేసేందుకు నిర్ణయించుకొని తెలంగాణలోని జీవన్‌దాన్ సంస్థను సంప్రదించారు. సంస్థ ప్రతినిధులు హాస్పిటల్‌కు చేరుకొని లివర్‌ను, కార్నియాలను ఈనెల 7న సేకరించారు. రమాదేవి కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం ముగ్గురికి కొత్త జీవితాలను ప్రసాదించింది.

సంక్షేమ సేద్యంతోనే రాష్ట్ర ప్రగతి



ఉత్తమ మహిళా రైతుకు పురస్కారం అందిస్తున్న చిరంజీవిచౌదరి, విష్ణువర్ధన్‌రెడ్డి

- ఏపీ వ్యవసాయ, సహకార మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవిచౌదరి
- ఎన్జీరంగా వర్సిటీలో రైతు దినోత్సవం
- ఉత్తమ రైతులకు పురస్కారాలు

గుంటూరు రూరల్: రాష్ట్ర ఆర్థిక ప్రగతి ముఖ్యంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవిచౌదరి చెప్పారు. శనివారం నగర శివారుల్లోని లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంత్యుత్సవం సందర్భంగా రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి చిరంజీవి చౌదరి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చౌదరి మాట్లాడుతూ వ్యవసాయాన్ని వ్యాపారాత్మకంగా ఆలోచించినప్పుడే రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుందని చెప్పారు. పంట మార్పిడి పద్ధతులు పాటించాలని ఆరోగ్యకర పంటల ఉత్పత్తి దిశగా ముందుకు సాగాలన్నారు. వర్సిటీ వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు సాధికారతకు వర్సిటీ చేస్తున్న కృషిని వివరించారు. ఆంధ్రప్రదేశ్ అగ్రిమిషన్ శాశ్వత సభ్యుడు డాక్టర్ ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీ సీడ్స్ సర్టిఫికేషన్ అథారిటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.త్రివిక్రమరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం సేద్యంలో వినూత్న విధానాలు అవలంబిస్తున్న 8 మంది రైతులు వీర్లపాడు గ్రామానికి చెందిన ఎ.మోహనరెడ్డి, వెనిగండ్లకు చెందిన పి.రాజమ్మ, కె.పద్మ, లక్ష్మీప్రసన్న రేవేంద్రపాడుకు చెందిన కె.జయ, వట్టిచెరుకూరుకు చెందిన శ్రీనివాసరావు, జొన్నలగడ్డకు చెందిన భాగ్యలక్ష్మి, కొత్తరెడ్డిపాలెంకు చెందిన వెంకటరామకృష్ణారెడ్డికి ఉత్తమ రైతు పురస్కారాలు అందించి సన్మానించారు. 17 మంది రైతులకు వరి, పత్తి, కంది, విత్తనాలు అందించారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, రైతులకు బయోఫెర్టిలైజర్ కిట్లు అందజేశారు. అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ జి.రామారావు, పరిశోధన సంచాలకురాలు డాక్టర్ ఎల్.ప్రశాంతి, విస్తరణ సంచాలకుడు డాక్టర్ ఎ.సుబ్బరామిరెడ్డి, గోరంట్ల కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మ పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

నరసరావుపేట ఈస్ట్: పల్నాడు జిల్లా పరిధిలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుంచి విద్యార్థుల సృజనాత్మక ఆవిష్కరణలకు ఆహ్వానం పలుకుతున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి కె.శామ్యూల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్‌స్పైర్ మనక్ 2023-24కు విద్యార్థులు తయారు చేసిన నమూనా నివేదికలను ఆగస్టు 31లోగా పంపాలని సూచించారు. దీనికోసం ఆగస్టు 15వ తేదీలోగానే ప్రక్రియ పూర్తయ్యేలా హెచ్‌ఎంలు ప్రణాళిక రూపొందించుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత పాఠశాలల నుంచి ఐదుగురు, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ముగ్గురు విద్యార్థుల చొప్పున ఆవిష్కరణలు పంపాలని సూచించారు. జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎ.ఎ.మధుకుమార్ (9032871234)ను సంప్రదించాలని పేర్కొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్



వేమూరు మార్కెట్ యార్డులో వైఎస్సార్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేయిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున



దేశాయిపేటలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ పైలాన్‌ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా, ఎమ్మెల్యే బలరాం, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వెంకటేష్

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున

వేమూరు: రైతు బాంధవుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. వేమూరు మార్కెట్ యార్డులో వైఎస్సార్ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ వైఎస్సార్ రైతుల సంక్షేమానికి నిరంతరం పని చేశారని చెప్పారు. అందు వలనే మహనీయుడి జయంతిని వైఎస్సార్ రైతు దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ తనయుడు ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయ రంగంలో రైతు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు, మట్టి నమూనా పరీక్షలు చేసేందుకు మార్కెట్ యార్డులో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ అందుబాటులోని తీసుకొని రావడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందోలు డేవిడ్ విజయకుమార్, ఎంపీపీ యల్లమాటి మోహన్, డి.వెంకట లలిత కుమారి, మార్కెట్ యార్డు చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, జెడ్పీటీసీలు గాజుల హేమలత, చొప్పర సుబ్బారావు, తిరువీధుల ఉదయ భాస్కర్, కోగంటి లవకుమార్, పార్టీ మండల అధ్యక్షులు రామకృష్ణ, దున్నా మేరీసుబాబు, దాది సుబ్బారావు, విష్ణుమొలకల వెంకట రెడ్డియ్య, నాయకులు షేక్ బాజీ, బొల్లిశెట్టి ప్రభాకరరావు, ఉప్పు శ్రీనివాస రావు, బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ.లక్ష్మి, మండల వ్యవసాయాధికారి చందోలు సునీత పాల్గొన్నారు.

టెస్టింగ్ ల్యాబ్‌లతో రైతులకు మేలు

వేటపాలెం: ప్రభుత్వం ప్రారంభించిన అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లతో రైతులకు ఉపయోగమని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా పేర్కొన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి, రైతు దినోత్సవం సందర్భంగా శనివారం వేటపాలెం మండలం దేశాయిపేటలో రూ.1.37 కోట్లతో నిర్మించిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి ప్రారంభించారు. తొలుత వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ రైతు దినోత్సవం సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతులకు పంటల బీమా కింద రూ.1,157 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. రైతులు అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.. ఈ రోజు రైతులకు పంగడ రోజు అని పేర్కొన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, వ్యవసాయ శాఖ డీడీ విజయనిర్మల మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ సరోజినీ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి హనుమంతరావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, కావూరి రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, చీరాల, వేటపాలెం ఏఓలు సుమతి, కాశీవిశ్వనాథ్, మాజీ ఎంపీపీ చల్లా జనార్దన్, లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, బొడ్డు సుబ్బారావు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత వైఎస్సార్‌దే

ఎంపీ మోపిదేవి వెంకటరమణారావు



దివంగత వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ మోపిదేవి

రేపల్లె రూరల్: పేదల ప్రజల పెన్నిధిగా, విద్యార్థులకు విద్యాదాతగా, జన హృదయనేతగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, బస్టాండ్ సెంటరులోని వైఎస్సార్ విగ్రహం వద్ద శనివారం నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని హరితాంధ్రగా మలిచి వ్యవసాయాన్ని పండుగగా మార్చిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని చెప్పారు. వ్యవసాయారంగానికి పెద్దపీట వేస్తూ బీడు భూములను పంట భూములుగా మలిచేందుకు జలయజ్ఞంతో రాష్ట్రంలో మహాయజ్ఞానికి నాంది పలికారని గుర్తు చేశారు. రైతులకు పావలా వడ్డీరుణాలు, ఉచిత విద్యుత్ అందించి రైతులను సంక్షేమ దిశగా నడిపించారని పేర్కొన్నారు. ఆయన బాటలోనే ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తూ ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో బవుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్‌చైర్మన్‌లు గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త పాల్గొన్నారు. దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి కార్యక్రమంలో మండలంలోని పేటేరులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొర్రా లక్ష్మీ శ్రీనివాసరావు, సర్పంచి కనపర్తి వసుమతి, ఎంపీటీసీ మేడికొండ సుధాకర చంద్రహాసరావు, మాజీ ఎంపీటీసీ రావు ప్రభాకరరావు, గ్రామ ఇన్‌చార్జి రవికిరణ్ పాల్గొన్నారు. మండలంలోని కారుమూరు, అరవపల్లి, నల్లూరుపాలెం గ్రామాల్లోనూ వేడుకలు నిర్వహించారు.

ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యేశ్వరరావు



బాపట్ల అర్బన్: ఎంఈఓ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యేశ్వర రావు ఎన్నికయ్యారు. బాపట్లలో మండల విద్యాశాఖాధికారుల సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ఓ.సురేష్(రేపల్లె), అధ్యక్షుడిగా పి.సుబ్రహ్మణ్యేశ్వర రావు (యద్దనపూడి), ప్రధాన కార్యదర్శిగా డి.ప్రసాదరావు(బాపట్ల), కోశాధికారిగా ఎం.వెంకటేశ్వర్లు (కారంచేడు), మహిళా ప్రతినిధిగా రోజ్ లాండ్(వేమూరు), అదనపు కార్యదర్శులుగా లాలం పున్నయ్య(కొరిశపాడు), సిహెచ్.గోపి(యద్దనపూడి), వైస్ ప్రెసిడెంట్‌గా ఐ.వెంకటేశ్వర్లు(వేమూరు), హెడ్‌క్వార్టర్ కార్యదర్శిగా ఎస్.నిరంజన్(బాపట్ల) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బాపట్ల రూరల్ ఎస్‌ఐ సస్పెన్షన్

బాపట్ల టౌన్: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు బాపట్ల రూరల్ ఎస్‌ఐ కె.వెంకటప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల కాలంలో బాపట్ల రూరల్ పరిధిలోని చోటుచేసుకున్న పలు కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగానే సస్పెండ్ చేసినట్లు సమాచారం.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

బాపట్ల టౌన్: రోడ్డు భద్రత నియమాలను పాటించినప్పుడే ప్రమాదాలకు దూరంగా ఉంటామని జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. నో యాక్సిడెంట్ కార్యక్రమంలో భాగంగా శనివారం వాహన చోదకులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ మాట్లాడుతూ వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు సరిగా పాటించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు.

న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనది

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ మన్మథరావు




న్యాయవాదులతో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు

చీరాల రూరల్: న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్‌ఫోలియో జడ్జి జస్టిస్ డాక్టర్ కే మన్మథరావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు భవన సముదాయాలను పరిశీలించారు. కొన్నేళ్లుగా నిరుపయోగంగా కోర్టు భవనాల పక్కనే ఉన్న జడ్జి క్వార్టర్స్‌ను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న క్వార్టర్స్‌ను తొలగించి వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు పరిశీలన చేయాలని ఆర్‌అండ్ బీ డీఈని కోరారు. అనంతరం బార్ అసోసియేషన్ హాలులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు గౌరవ రమేష్‌బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. న్యాయవాదులు, న్యాయమూర్తులకు మంచి సఖ్యత ఉంటే కక్షిదారులకు సముచితమైన న్యాయ సహాయం అందుతుందని చెప్పారు. న్యాయవాద వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, ఆపదలో ఉన్నవారికి అన్యాయాలకు గురైన ఎంతో మంది కక్షిదారులకు న్యాయసహాయం అందించేందుకు న్యాయవాదులకు మాత్రమే సమాజంలో అవకాశం ఉందని చెప్పారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.భారతి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న కొన్ని కోర్టుల్లో సిబ్బంది కొరతగా ఉందని, మొదటి దఫాలో కొన్ని ఖాళీలు పూర్తి చేశామన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు సమస్యలను జస్టిస్ మన్మథరావు దృష్టికి తీసుకెళ్లారు. జస్టిస్ మన్మథరావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి డి.సుధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రెహాన, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రాజు వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ముఠా అరెస్టు

- ఏడుగురు నిందితులు అరెస్టు
- 21 కిలోల గంజాయి స్వాధీనం



స్వాధీనం చేసుకున్న గంజాయిని పరిశీలిస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్

ఒంగోలు టౌన్: జిల్లాలోని చీమకుర్తి పోలీసుస్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఏడుగురు అంతర్ జిల్లాల ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మలికా గర్గ్ వివరాలు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వంటి వీధుల గ్రామానికి చెందిన వంతల వెంకటరావు ఆర్థిక సమస్యల నుంచి బయట పడేందుకు అడ్డదారిలో గంజాయి విక్రయాలు ప్రారంభించాడు. ఒడిశా నుంచి తీసుకు వచ్చిన గంజాయిని ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విక్రయించసాగాడు. అతడితో పాటు బాపట్ల జిల్లాకు చెందిన బండారు శేఖర్, ప్రకాశం జిల్లాకు చెందిన బింగి యోహాను, గుర్నాథం దుర్గా, పాలపర్తి ప్రభుదాసు, కట్టా కోటయ్య, నాగులూరి కమలమ్మలతో కలసి గంజాయి విక్రయిస్తున్నాడు. సమాచారం మేరకు ఒంగోలు డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి ఆధ్వర్యంలో రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, చీమకుర్తి ఎస్‌ఐ జి.రామిరెడ్డిలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. శనివారం తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు మర్రిచెట్లపాలెం సమీపంలో నిందితులను అరెస్టు చేశారు. మర్రిచెట్లపాలెం గ్రామ పరిధిలోని ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద ఉన్న ముళ్లపొదల వద్ద సుమారు రూ.2 లక్షల విలువైన 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయి ముఠాను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ అభినందించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 9121102266 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డీఎస్పీ వి.నారాయణస్వామిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



రైతులను సన్మానిస్తున్న వ్యవసాయ కళాశాల డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు

బాపట్ల: బాపట్లలోని వ్యవసాయ కళాశాల, వ్యవసాయ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీల్లో మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. కళాశాలలో రైతు దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించారు. వ్యవసాయ కళాశాల్లో డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల్లో డీన్ డాక్టరు డీడీ స్మిత్ ఆధ్వర్యంలో రైతులను సన్మానించారు. ఫుడ్ టెక్నాలజీలో డీన్ డాక్టరు ఎస్.వినోద్ ఆధ్వర్యంలో మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.